జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 5 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 4



# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు యాన్యువల్ ఇన్స్పెక్షన్

- పలు కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించిన ఎస్పీ రోహిత్ రాజు



**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 4 (ప్రజాజ్యోతి):** జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు సోమవారం యాన్యువల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ముందుగా జిల్లా ఆర్మడ్ రిజర్వ్ పోలీసుల చేత గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అక్కడ విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి చెందిన కిట్ ఆర్టికల్స్ ను తనిఖీ చేశారు. మోటార్ ట్రాన్స్పోర్ట్, వెల్ఫేర్, అడ్మిన్ ఆర్ఐ కార్యాలయాలు, ఆర్ఐ హోంగార్డ్స

మిగతా 2 లో...

- ప్రిన్సిపాల్ పదవిని ప్రమోషన్ వేదికగా మార్చారా ?
- విద్యార్థులపై బలవంతపు వేడుకలు , డబ్బుల ఒత్తిడి
- ఆరోపణలకు కేంద్రంగా డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ చింతా శారద !
- సింగరేణి విద్యా వ్యవస్థలో అధికార దుర్వినియోగం
- అక్రమ నియామకాలు , అవినీతితో విద్యార్థులపై ఒత్తిడి
- రాజకీయ ఆశ్రయంతో ప్రిన్సిపల్ పదవిలో కొనసాగుతుందంటూ ఆరోపణ ..?

## విద్యార్థుల కలలపై...

# చింతా నీడ..!



2 లో..

కళాశాల గడపలోపల ప్రతీ విద్యార్థి ఎదుగుదలకే అడుగు పెడతాడు. కానీ నాయకత్వం తప్పదోవ పడితే.., కలలు కన్నవారే బలవుతారు. ఇప్పుడు అదే దిశగా సాగుతోంది సింగరేణి డిగ్రీ కళాశాల కథ. కాలేజ్ ప్రిన్సిపల్ చింతా శారద పేరిట వచ్చిన పలు ఆరోపణలు, విద్యార్థుల మనసుల్లో అనిశ్చితి కలిగిస్తూ... కలలపై నీడలా మారుతున్నాయి. సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీకి చెందిన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ చుట్టూ ప్రస్తుతం తీవ్రమైన అవినీతి ఆరోపణలు తాలుకు వివాదాలు వెలువడుతున్నాయి. విద్యా స్థాయిలో క్రమశిక్షణను మెరుగుపరచాల్సిన బాధ్యత గల స్థానంలో ఉండి, అదే అధికారాన్ని పుట్టిన రోజు ప్రమోషన్ కీ, అక్రమ నియామకాలకు, ధనార్జన సంకేతాలకు వినియోగిస్తున్నరన్న ఆరోపణలు ఇమేపై ఉన్నాయి. శారద వ్యవహారం గత కొంత కాలంగా తీవ్ర వివాదాస్పదంగా ఉన్న.. ఉన్నత స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీనికి గల కారణాలు ఎన్నో వున్నా.. వాటిలో రాజకీయ సంభందాల తాలుకు వ్యవహారాలే అంతిమ అంశంగా నిలుస్తోంది. ఇంతటి ఆరోపణలు ఎదుర్కుంటున్న ఇమెపై సింగరేణి యాజమాన్యం ఎలాటి క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడంతో ఈ ప్రభావం.. ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న మారుమూల ప్రాంతాల విద్యార్థుల గుండె లోతుల్లో పలు చర్చకు దారి తీస్తున్నాయి.




◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

# ఐఈడి బాంబు పేలి గ్రామస్తునికి గాయాలు



**చర్ల , ఆగష్టు 4 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ చర్ల సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలో సోమవారం సాయంత్రం 04:30 నుండి 05.00 గంటల మధ్య ఉసూర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని స్కూల్ పారా గ్రామంలో నివసిస్తున్న కల్మ గంగ తండ్రి కల్మ దేవా,వయస్సు 50సంవత్సరాలు జంతువులను మేపడానికి అడవికి వెళ్ళాడు. ఈ సమయంలో పూజారికంకేర్ అటవీ పర్వత ప్రాంతంలో మావోయిస్టులు ముందుగా అమర్చిన ప్రెజర్ ఐఈడీ పేలుడులో అతను తీవ్రంగా గాయపడ్డాడు. ప్రెజర్ ఐ ఈ డి పేలుడు కారణంగా గ్రామస్థుడి అరికాలి భాగంలో తీవ్రముగా గాయాలయ్యాయి. సంఘటన గురించి సమాచారం అందిన వెంటనే, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సి ఆర్ పీ ఎఫ్ ) క్యాంప్ పూజారికంకేర్ లో గాయపడిన

మిగతా 2 లో...



# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

- గిరిజన దర్బార్ లో ఐటీడీఏ పీవో రాహుల్

**భద్రాచలం టౌన్, ఆగస్టు 4(ప్రజాజ్యోతి):** అర్హులైన గిరిజనులందరికీ ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా అందించే సంక్షేమ పథకాలు అందుతాయని, అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారు గుర్తింపు పత్రాలతో పాటు సమస్యలు అర్థమయ్యేలా లిఖితపూర్వకంగా రాసి దరఖాస్తు చేసుకోవాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం

మిగతా 2 లో...

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు యాన్యువల్ ఇన్స్పెక్షన్



(మొదటి పేజీ తరువాయి... )

ఆఫీసులలో రికార్డులను తనిఖీ చేశారు. బాంబు డిస్పోజల్ టీం, డాగ్ స్క్వాడ్ బృందాలను పరిశీలించి ఇంచార్జ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎప్పటికప్పుడు పోలీస్ శాఖలో వినియోగించే సాంకేతికతను, శిక్షణను నేర్చుకుంటూ ప్రజలకు సేవలు అందించడంలో ముందుండాలన్నారు. పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరూ శారీరక, మానసికంగా దృఢంగా ఉండాలని, అందుకుగాను ప్రతిరోజు వ్యాయామం, యోగా, ధ్యానం వంటి వాటిని అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. అనంతరం అధికారులు, సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎంటిఓ సుధాకర్, ఆర్ఐ హోమ్ గార్డ్స్ నరసింహారావు, ఆర్ఐ అడ్మిన్ లాల్ బాబు, ఆర్ఐ వెల్ఫేర్ కృష్ణారావు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఈడి బాంబు పేలి గ్రామస్తునికి గాయాలు

(మొదటి పేజీ తరువాయి... )

గ్రామస్థుడికి వెంటనే ప్రథమ చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం ఉసూర్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు పంపారు. అడవులు సున్నితమైన ప్రాంతాలలో ప్రజలు ప్రయాణించేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండండి అని ఏదైనా అనుమానాస్పద వస్తువు, వ్యక్తి లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా భద్రతా దళ శిబిరానికి తెలియజేయండి అని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేసారు .

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తాం

(మొదటి పేజీ తరువాయి... )

ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో పీవో రాహుల్ గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించి మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత త్వరగా అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా ప్రత్యేక చొరవ చూపాలని యూనిట్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు పెట్టుకున్న అర్జీల్లో పోడు భూములు, వ్యక్తిగత, భూ సమస్యలు, గిరిజన గురుకులాల్లో ఇంటర్మీడియట్, ఐదవతరగతిలో సీట్లు ఇప్పించడం, గిరిజన వికాసం ద్వారాబోర్లు వేసుకోవడానికి అనుమతి, ట్రైకార్ ద్వారా బోరు, కరెంటు, మోటారు వేసుకోవడానికి అనుమతులు, వితంతు పెన్షన్లు, పోడు పట్టాల పేర్లు మార్పు, కిరాణాషాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు పెట్టుకునేందుకు రుణాలు, దీర్ఘకాలిక వ్యాధులు, ఉన్నత చదువుకు ఆర్థికసాయం తదితర వాటికి సంబంధించి అర్జీలు గిరిజనులు సమర్పించారు. గిరిజనులు సమర్పించిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో డేవిడ్రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, ఆర్సీవో గురుకులం అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏడీఎంహెచ్వో సైదులు, ఎస్వీ భాస్కరన్, ఉద్యాన అధికారి ఉదయ్కుమార్, పీవీటీజీ అధికారి రాజారావు, డీటీఆర్వోఎస్ఆర్ లక్ష్మినారాయణ, జేడీఎం హరికృష్ణ, సిబ్బంది బార్గవి, చలపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కలలపై చింతా నీడ..!

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 4 , ప్రజాజ్యోతి:** కళాశాల గడపలోపల ప్రతీ విద్యార్థి ఎదుగుదలకే అడుగుపెడతాడు. కానీ నాయకత్వం తప్పుదోవ పడితే.., కలలు కన్నవారే బలవుతారు. ఇప్పుడు అదే దిశగా సాగుతోంది సింగరేణి డిగ్రీ కళాశాల కథ. కాలేజ్ ప్రిన్సిపల్ చింతా శారద పేరిట వచ్చిన పలు ఆరోపణలు, విద్యార్థుల మనసుల్లో అనిశ్చితి కలిగిస్తూ... కలలపై నీడలా మారుతున్నాయి. సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీకి చెందిన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ చుట్టూ ప్రస్తుతం తీవ్రమైన అవినీతి ఆరోపణలు తాలుకు వివాదాలు వెలువడుతున్నాయి. విద్యా స్థాయిలో క్రమశిక్షణను మెరుగుపరచాల్సిన బాధ్యత గల స్థానంలో ఉండి, అదే అధికారాన్ని పుట్టిన రోజు ప్రమోషన్ కి, అక్రమ నియామకాలకు, ధనార్జన సంకేతాలకు వినియోగిస్తున్నరన్న ఆరోపణలు ఇమేపై ఉన్నాయి. శారద వ్యవహారం గత కొంత కాలంగా తీవ్ర వివాదాస్పదంగా ఉన్న.. ఉన్నత స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. దీనికి గల కారణాలు ఎన్నో వున్నా.. వాటిలో రాజకీయ సంభందాల తాలుకు వ్యవహారాలే అంతిమ అంశంగా నిలుస్తోంది. ఇంతటి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమెపై సింగరేణి యాజమాన్యం ఎలాటి క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడంతో ఈ ప్రభావం.. ఇక్కడ విద్యను ఆభ్యసిస్తున్న మారుమూల ప్రాంతాల విద్యార్థుల గుండె లోతుల్లో పలు చర్చకు దారి తీస్తున్నాయి.

### కళాశాలకు 50 ఏళ్ళ చరిత్ర ..

136 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ.. కేవలం బొగ్గు ఉత్పత్తిలోనే కాదు, విద్యారంగంలోనూ అసాధారణ ప్రతిష్టను పొందింది. ఈ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న డిగ్రీ కళాశాల 50 ఏళ్లుగా ఎంతో మందికి నాణ్యమైన విద్యను అందిస్తూ వారి జీవితాలను వెలుగులోకి తీసుకువచ్చింది. కార్మిక కుటుంబాల పిల్లలకు చదువు అనేది కలగా మిగిలిన వేళ ఈ కళాశాల ఆశగా మారింది. యాజమాన్యం కూడా విద్యా ప్రమాణాల పరిరక్షణకు ఎప్పటికప్పుడు నిధులు కేటాయిస్తూ, అత్యంత నిబద్ధతతో ఈ విద్యాసంస్థను ముందుకు నడిపిస్తూ వచ్చింది. అయితే ఇటీవలి కాలంలో ఈ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ చింతా శారద తీరుపై వస్తున్న ఆరోపణలు, కళాశాల పరిపాలనపై పెరుగుతున్న అసంతృప్తి.. విద్యా విలువలను మసకబార్చే విధంగా మారుతుందన్న భయానికి దారి తీస్తున్నాయి. అందుకే కళాశాల విజయ గాధకు భంగం కలిగించే ప్రతి చర్యపై యాజమాన్యం గట్టి దృష్టి పెట్టి, తిరుగులేని నిబద్ధతతో విద్యార్థుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం ఏర్పడింది.



### సబ్జెక్ట్ పరిజ్ఞానం తక్కువ.. వసూళ్ళు ఎక్కువ..

తాజాగా ఆమె పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులపై బలవంతపు వేడుకల ఏర్పాట్లు, డబ్బులు, గిఫ్టులు తీసుకురావాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కళాశాల క్లాస్ రూమ్ లలో పుట్టినరోజు వేడుకలు చేసుకోవద్దని నిబంధనలు ఉన్నవాటిని అతిక్రమించారని తెలుస్తోంది. ఇదే సందర్భంలో ఈ వేడుకలు చేసిన సమయంలో విద్యార్థులకు ఇంటర్నల్ ఎగ్జామ్స్ జరుగుతున్నాయని సమాచారం. విద్యార్థుల మనోభావాలను దెబ్బతీసే ఈ చర్యలతో పాటు, గతంలో కాంట్రాక్టు ఉద్యోగుల నియామకాలు, రెన్యువల్ కోసం వసూళ్ళకు తెరలేపారని బాధితులు తెలుపుతున్నారు. కళాశాల పరిధిలో క్యాంటిన్ నిర్వహణకు సంభందిత వ్యక్తుల వద్ద నుండి ఆమె ఖాతాలో పెద్ద మొత్తం లో యూపీఐ చెల్లింపులు జరిపించుకున్నట్లు పలు ఆధారాలతో కూడిన సమాచారమూ గతం లో వెలుగులోకి వచ్చింది. ఈ సమాచారాన్ని అప్పటికే కొంతమంది బాధితులు సంబంధిత విభాగాలకు, సంస్థ విజిలెన్స్ కు ఫిర్యాదుగా సమర్పించినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీనితో పాటు సంభందిత సహ ఉద్యోగులు, కాంట్రాక్ట్ లెక్చరర్ ల వద్ద నుండి చేయి బదులుగా అవసరానికి డబ్బులు తీసుకొని తదుపరిగా వాళ్లకు ఏదో ఒక కొర్రి చూపించి ఆ డబ్బులను మాఫీ చేసేల వ్యవహరిచిదని సమాచారం. సంస్థ ఎడ్యుకేషన్ సొసైటీ ఎయిడెడ్ అనుసంధానంతో నడుస్తుంది కాబట్టి ప్రభుత్వ యూనివర్సిటీ నుంచి వచ్చిన వాళ్లనే ప్రిన్సిపాల్ గా నియమించాలనే నిభందన ఉంది. అయితే అక్కడ ఎంతోమంది టాలెంటెడ్ లెక్చరర్స్ ఉన్న వాళ్ళని పక్కనపెట్టి, ఈమెను ప్రోత్సహించడం వెనుక రాజకీయ చతురతే ఉందని వాదన వినిపిస్తోంది. ఇటు సబ్జెక్ట్ పరిజ్ఞానం సరిగా లేకపోవడం, అటు వసూళ్ళ పర్వానికి తెర లేపడంతో.. విద్యార్థులకు మౌలికంగా అవసరమైన విద్యా పునాది విషయంలో ప్రిన్సిపాల్ శారద నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్దుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అంతేకాదు, విద్యా వ్యవస్థ ఎయిడెడ్ మార్గంలో ముందుకు సాగుతున్న సమయంలో.. రాజకీయ సంబంధాల ఆధారంగా ఇలాంటి వ్యక్తుల పదవిలో కొనసాగింపు విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపనుందని పలువురు అధ్యాపకులు, మార్జిన్ విద్యార్థి సంఘాల ప్రతినిధులు అంటున్నారు.

### మరింత ఆలస్యం.. మరింత నష్టం..

శారద పై అంతటి ఆరోపణలు ఉన్నప్పటికీ.. ఇప్పటివరకు సింగరేణి యాజమాన్యం నుంచి స్పష్టమైన స్పందన లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇతర పాఠశాలల్లో చిన్నచిన్న విచారణలకే అధికారులు వెంటనే స్పందించే పరిస్థితుల్లో, ఈ క్రమబద్ధమైన ఆరోపణలపై ఎందుకు నిశ్శబ్దం అనేదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. విద్యార్థుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన యాజమాన్యం.. ఒక వ్యక్తికి మద్దతుగా నిలుస్తూ వ్యవస్థ పట్లే అవమానం కలిగిస్తోందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. విద్యార్థులకు నైతికతను బోధించే స్థానం ప్రిన్సిపల్ పదవి కావాలి తప్ప రాజకీయ మద్దతు రక్షణ కవచంగా వాడుకునే మైదానం కాకూడదు. చింతా శారద వ్యవహారంలో తక్షణ చర్యలు లేకపోతే, సంస్థ ప్రతిష్ఠ మాత్రమే కాదు విద్యార్థుల మానసిక స్థితి, భవిష్యత్తు కూడా సంకటంలో పడే ప్రమాదం ఉంది. దీంతో బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు, సమాజ నాయకులు, విద్యా సంఘాలు ఆమెను తాత్కాలికంగా విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పుడు ఈ వ్యవహారం కేవలం చింతా శారద గురించే కాదు.. ఇది సింగరేణి విద్యా వ్యవస్థను ఎవరు ఎలా వాడుకుంటున్నారన్న పెద్ద ప్రశ్నగా మారింది. ఇక్కడ జరిగే ఒక్కొక్క అధికార దుర్వినియోగం వెనుక ఎందరో నిర్దోషి విద్యార్థుల కలలు ఉన్నాయి.

# సైడ్ కాల్వ కోసం స్కూల్ రోడ్డు ఆపేసారు





**సుజాత నగర్ ప్రజాజ్యోతి ఆగష్టు 04 :** మండలంలో గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీ వచ్చిన ఇంకా సమస్య లు వస్తున్నాయి. ఆగష్టు 4 వ తారీకు నా సుజాత నగర్ శ్రీవాణి స్కూల్ కి వెళ్లే నాలుగు రోడ్లలో ఎటు పోకుండా రోడ్ కి అడ్డంగా కర్రలు పెట్టి,స్కూల్ పిల్లలకు, పెద్దలకు ఇబ్బంది పెడుతూ ఇటు వైపు ఎవరు రాకూడదు అని ఆంక్షలు పెడుతూ గ్రామ ప్రజలు అడ్డు పడ్డారు. వివరాల్లోకి వెళ్తే శ్రీ వాణి స్కూల్ వైపు వెళ్లే దారిలో డ్రైనేజీ లేకుండా వుండే సరికి చుట్టు పక్కన ప్రజలు మురికి నీరు ఎవరి ఇంటి ముందు వాళ్ళకే ఆగే సరికి జ్వరాల బారిన పడుతున్నామని ఎన్ని సార్లు చెప్పిన అధికారులు పట్టించుకోవట్లేదు అని ప్రజలు వాపోతున్నారు.పది రోజులు క్రిందట మున్సిపాలిటీ అధికారులు వచ్చి ప్రైవేట్ స్థలము లో మేము సైడ్ కాలువ తీయలేము అని చెప్పి వెళ్ళిపోయారు మరి సైడ్ కాలువ కి స్థలము లేకుండా ఇళ్ళకి పర్మిషన్ ఎలా ఇచ్చారు అని ప్రజలు అంటున్నారు. కాలువ లేక ఇక్కడ వున్న ప్రజలు ఇబ్బంది పడుతున్న పట్టి పట్టనట్టు అధికారులు ఉన్నారు. కావున మేము ఈ సైడ్ కాలువలు వచ్చేవరకు ఈ రోడ్ లో కర్రలు అడ్డం పెడతాము ఎవరు ఏమి చేస్తారో చూద్దాం అంటున్నారు. ఇప్పటి కైనా అధికారులు పట్టించుకోని ఈ సైడ్ కాల్వ నిర్మాణం చేయాలనీ, లేకపోతే ఇటువంటి అడ్డంకులు ప్రతి రోజు జరుగుతాయని అంటున్నారు.

# నూతన జే కే ఓసి బొగ్గు పనులు సింగరేణి చేపట్టాలి

- కెఓసిలో సింగరేణి ఉద్యోగుల అనుబంధం సంస్థ ఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా



**టేకులపల్లి,ఆగష్టు04,ప్రజాజ్యోతి :** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఇల్లందు బ్రాంచ్ కమిటీ పిలుపు మేరకు కేఓసి లో ఎఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం కార్మికులు పిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కార్మికుల సమస్యలతో కూడిన వినతిపత్రం ఇంచార్జి మేనేజర్ బ్రహ్మంకు నాయకులు అందజేశారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత జెకె 5 ఉపరితల గని బొగ్గు నిక్షేపాల కొరతా వలన బొగ్గు ఉత్పత్తి ఆపుచేశారని వేంటనే ప్రారంబించాలని వారు కోరారు.నూతన జెకే ఉపరితల గనికి సంబంధించిన అన్ని అనుమతులు కూడా వచ్చి ఉన్నాయి. కావున సాధ్యమైనంత త్వరగా జెకె పనులు ప్రారంభించగలరని కోరారు. అదే విధంగా ప్రస్తుత జెకె ఉపరితల గని నందు పనిచేస్తున్న ఉద్యోగులకు ఎటువంటి స్థానచలనం లేకుండా చూడగలరు చాలా మంది కార్మికులు రిటైర్మెంట్ దగ్గరలో ఉన్నందున వారి ఇబ్బందులకు గురి చేయవద్దని వారు కోరారు.విస్తరణ గనిని ప్రారంభించి ఓబీ పనులు కాంట్రాక్టు పద్ధతి ద్వారా,బొగ్గు ఉత్పత్తి పనులను సింగరేణి ఉద్యోగుల ద్వారా చేపట్టాలి.ఇల్లందు ఏరియా క్లర్కలను జనరల్ అసిస్టెంట్ ల రోటేషన్ విధానాన్న ఆపుచేయాలి. ఇల్లందు ఏరియా వైద్యశాల యందు మందుల కోరత నివారించాలి.ప్రస్తుత జేకే ఓసి బొగ్గు ఉత్పత్తి సత్వరమే ప్రారంబించాలి యాజమాన్యం ను డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి బానోత్ బాలాజీ, కటనర్సయ్య,ముఖేష్ పాసి, దాట్ల శ్రీకాంత్, కోటేశ్వరరావు, కరుణ శంకర్, కనకరాజు,ధల్ సింగ్, బుర్ర శ్రీరాములు,వీరస్వామి, హేమంత్ కుమార్, జివి శ్రీనివాస్, జంపయ్య, అబ్దుల్ ఖుద్దుస్, రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జెకె ఓసిని వెంటనే ప్రారంభించాలి



**ఇల్లందు, ఆగస్ట్ 4, ప్రజాజ్యోతి :** నూతన జెకె ఓసిని కాలయాపన చేయకుండా వెంటనే ప్రారంభించాలని కోరుతూ సోమవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఇల్లందు బ్రాంచ్ కమిటీ పిలుపులో భాగంగా కార్మికులు మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ పిట్ కార్యదర్శి నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత జెకె 5 ఉపరితల గని బొగ్గు నిక్షేపాల కొరత వలన బొగ్గు ఉత్పత్తిని నిలిపివేయడం జరిగిందన్నారు. నూతన జెకె ఓసికి సంబంధించిన అన్ని అనుమతులు వచ్చాయని, త్వరితగతిన పనులను ప్రారంభించాలని కోరారు. ప్రస్తుత జెకె ఓసిలో పనిచేస్తున్న ఉద్యోగులను ఎక్కడికి బదిలీ చేయవద్దని తెలిపారు. చాలా మంది కార్మికులు పదవి విరమణకు దగ్గరలో ఉన్నారని, వారిని బదిలీ చేసి ఇబ్బందులకు గురిచేయవద్దని కోరారు. నూతన జెకె ఓసి ఓబీ పనులను కాంట్రాక్టు పద్ధతి ద్వారా, బొగ్గు ఉత్పత్తి పనులను సింగరేణి ఉద్యోగుల ద్వారా చేపట్టాలన్నారు. ఇల్లందు ఏరియా క్లర్ లను జనరల్ అసిస్టెంట్ల రోటేషన్ విధానాన్ని నిలిపివేయాలని, ఇల్లందు ఏరియా వైద్యశాలలో మందుల కోరత లేకుండా చూడాలని పేర్కొన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇంచార్జ్ మేనేజర్ శివప్రసాద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సహాయ కార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాస్, చిక్కా శ్రీనివాస్, ఎన్. ఐలయ్య, అమ్మ ఆంజనేయులు, చావా కృష్ణ, ప్రసాద్ రెడ్డి, సర్వర్, మఖ్బుల్ షరీఫ్, ఎస్. ఐలయ్య, సత్యరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయండి

- ఆదివాసి గిరిజన నిరుపేదల సమస్యలను పరిష్కరించాలి
- ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీ లను అమలు చేయాలి
- ఆదివాసి మావోయిస్టులను ఆపరేషన్ కగార్ పేరుతో హత్యలను ఖండిస్తున్నాం
- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి భానోత్ ఉక్ల




**టేకులపల్లి,ఆగష్టు04,ప్రజాజ్యోతి:** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆగస్టు ఒకటి నుండి తొమ్మిది వరకు జిల్లాల్లో అన్ని మండల కేంద్రాల్లో గ్రామ గ్రామాన సభలు సమావేశాలు ప్రదర్శనలు జరపాలని ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పై కమిటీ నిర్ణయించినట్లు టేకులపల్లి హెడ్ కోటర్ లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి భానోత్ఉ క్లా మాట్లాడుతూ ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతాల్లో 406 రకాలకు పైగా కణజ సంపదలు ఉన్నాయి.అని తెలిపారు.ఈ కణజా సంపదను బడ వ్యాపారస్తులకు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం అడవుల నుండి ఆదివాసీ గిరిజన ప్రజలను వెళ్ళగొట్టే కుట్ర చేస్తుంది అని తెలిపారు. అందులో భాగమే ఆదివాసులకు అండగా ఉన్న విప్లవకారులను నక్సలైట్ పేరుతో బూటకపు వెను కౌంటర్తో ఈ పాలకవర్గాలు కాల్చి చంపుతున్నారు.ఈనాటి వరకు రైతులకు రైతు రుణా మాఫీ గాని,రైతు భరోసా గాని, కౌలు రైతులకు ఆత్మస్థైర్యం కల్పించడంలోనూ గాని ఒక అడుగు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వేలేఖపోయింది ఏజెన్సీ ఏరియాలో పోడు రైతులకు పట్టాలు ఇస్తామని ఇవ్వలేదు తక్షణం పోడు రైతులకు పట్టాలు మంజూరు చేయాలి. గిరిజనులకు పేద రైతులకు అందజేయాలి సాగునీరు తాగునీరు విద్యుత్ సౌకర్యాలను కల్పించాలి. ఆరుకాలంగా కష్టపడి పండించిన పంటలకు అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర మధ్యతర కల్పించి ఆదివాసులను గిరిజలను పేదరైతం గాని ఆదుకోవాలి నక్సలైట్ పేరుతో ఆదివాసులను నరహత్యలు చేస్తున్న పద్ధతులకు స్వస్తి చెప్పాలి రాజ్యాంగంలో ఉన్నటువంటి ప్రజాస్వామిక హక్కుల్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి అని ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పివైఎల్ భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కార్యదర్శి గొగ్గల పాపారావు,భావన నిర్మాణ నాయకులు నాగరాజు,నాయకులు భూక్య శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల ఏర్పాటుకై గ్రామసభ



**బూర్గంపహాడ్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని సారపాక పంచాయతీలో 2025-2027కు సంబంధించి ఏ-4 మద్యం దుకాణాల కోసం ప్రజల అభిప్రాయం కోసం సోమవారం పెసా గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు ముఖ్యఅతిధిగా ఎంపీడీవో జమలారెడ్డి హాజరవ్వగా ఈవో కంది మహేష్ అధ్యక్షతన సభ నిర్వహించారు. గ్రామసభలో కోరం లేకపోవడంతో రెండు గంటల పాటు సభను వాయిదా వేశారు. అనంతరం జీవో 54 ప్రకారం గ్రామససభకు హాజరైన ప్రజల ఆమోదం మేరకు చేతులెత్తే పద్ధతితో మద్యం దుకాణాల ఏర్పాటుకు ఆమోదం తెలిపి తీర్మానం చేశారు. అయితే మద్యం దుకాణాలు రెండూ ఒకేచోట ఉండకూడదని, బెల్టుషాపులను నిర్మూలించాలని, ఏర్పాటు చేసే దుకాణాలు బడి, గుడి, బహిరంగ ప్రదేశాల్లో ఉండకూదని సభలో గ్రామస్థులు మండల అధికారులతో పాటు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి అధికారులు సమస్యలు లేకుండా చూస్తామని చెప్పడంతో గ్రామసభలో మద్యం దుకాణాల ఏర్పాటుకు తీర్మానం చేశారు. ఎక్సైజ్ అధికారులతో పాటు పంచాయతీ అధికారులు, సీపీఎం, సీపీఐ, టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ లో సెలెక్ట్ అయినా ఎ స్సై రమాదేవి



**సుజాత నగర్ ఆగష్టు 04 ప్రజా జ్యోతి :** సుజాత నగర్ ఎ స్సై రమాదేవి 31 నుండి తేదీ 02 వరకు వరంగల్ లోని మామునూరు పోలీస్ ట్రైనింగ్ కాలేజీలో జరిగిన రెండవ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్ లో భద్రాద్రి జోన్ నుండి సుజాతనగర్ ఎస్సై ఎమ్ రమాదేవి సెలెక్ట్ అయ్యి సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ అనే విభాగంలో మెడికో లీగల్ ఓరల్ టెస్ట్ లో బ్రోన్జ్ మెడల్ సాధించడం జరిగింది. అదేవిధంగా సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్ విభాగంలో తెలంగాణ రాష్ట్రంలో పాల్గొన్న అన్ని పోలీస్ జోన్స్ లో సుజాతనగర్ ఎస్సై ఎం రమాదేవి ఉన్నటీం భద్రాద్రి జోన్ మూడో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఎస్సై రమాదేవి మరియు టీం ని మెడల్స్ ఇచ్చి అభినందించారు.

## నిజాయితీ చాటుకున్న ప్రయాణీకులు

- బాధితుడు పోగొట్టుకున్న పర్సు, నగదు స్టేషన్లో అప్పగింత



**బూర్గంపహాడ్, ఆగస్టు 4 (ప్రజా జ్యోతి) :** ఓ ఆటోడ్రైవర్ పర్సు పోగొట్టుకోవడంతో ఆటోలో వెళుతున్న ప్రయాణీకులు ఆ పర్సును పోలీసు స్టేషన్ లో అప్పగించి నిజాయితీ చాటుకున్నారు. మండల కేంద్రానికి చెందిన ఆటోడ్రైవర్ మాడుగుల ప్రశాంత్ భద్రాచలం వెళుతుండగా మార్గమధ్యంలో రెడ్డిపాలెం సమీపంలో పర్సు పోగొట్టుకున్నాడు. అదే దారిలో భద్రాచలం ఆటోలో వెళుతున్న ఖమ్మం జిల్లా కొణిజర్లకు చెందిన పెరిక రోషయ్య, చల్లా లక్ష్మినారాయణ, బాదావత్ లలితలు గమనించి రోడ్డుపై పర్సు పడి ఉండటంతో అందులో రూ. 16వేలు నగదు కిందపడి ఉండగా వాటిని తీసుకువచ్చి నిజాయితీగా పోలీసు స్టేషన్లో ఎస్సై మేడా ప్రసాద్కు అప్పగించారు. పర్సులో ఉన్న కార్డు ఆధారంగా ఎస్సై బాధితుడిని పిలిపించి ఆ నగదును ప్రయాణీకుల సమక్షంలో అప్ప గించారు. నిజాయితీ చాటుకున్న ప్రయాణీకులను ఎస్సై అభినందించారు.

## లాడ్జిలో మైనర్ జంట...విచారణ చేసిన పోలీసులు

**భద్రాచలం టౌన్, ఆగస్టు 4(ప్రజాజ్యోతి ):** భద్రాచలం పట్టణంలోని ఓ లాడ్జిలో మైనర్ జంట ఉన్నారనే ఆలస్యంగా తెలిసింది. దీనికి సంబంధించి భద్రాచలం పోలీసులు ఈ విషయంపై విచారణ సైతం చేపట్టినట్లు విశ్వసనీయ సమాచారం. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని ఓ లాడ్జిలో గత కొన్ని రోజుల క్రితం హైదరాబాద్కు చెందిన మైనర్ జంట లాడ్జిలో గడిపి ఆ తర్వాత తిరిగి వారి నివాసాలకు వెళ్లారు. లాడ్జిలో గడిపినట్లు పోలీసుల విచారణలో తేలడంతో హైదరాబాద్ పోలీసులు లాడ్జి వద్దకు వెళ్లి ఆరాతీయగా వారు మైనర్లని తేలడంతో ఆ కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# 45.256 కేజీల గంజాయి పట్టివేత

- పట్టుబడిన గంజాయి విలువ రూ. 22,62,800
- 3గురు అరెస్ట్, పరారిలో ముగ్గురు
- 3 సెల్ ఫోన్లు, ఒక వాహనం స్వాధీనం




**ఇల్లందు, ఆగస్ట్ 4, ప్రజాజ్యోతి:** ప్రభుత్వ నిషేధిత రూ. 22,62,800 విలువ గల 45.256 కేజీల గంజాయి పట్టుకొని, ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు, మరో ముగ్గురు పరారిలో ఉన్నారని, 3 సెల్ ఫోన్లు, ఒక వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఇల్లందు డిఎస్పి ఎన్.చంద్రభాను తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులకు వివరాలను వెల్లడించారు. పక్కా సమాచారం మేరకు ఇల్లందు ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి తన సిబ్బందితో కలిసి బొజ్జాయిగూడెం పంచాయతీ కార్యాలయం వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా కొత్తగూడెం వైపు నుండి ఇల్లందు వైపుకు ఒక మహేంద్ర ఎక్స్ యువీ 300 వాహనాన్ని ఆపి తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఆ వాహనంలో ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని వాహనాన్ని తనిఖీ చేయగా అందులో నిషేధిత గంజాయి ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ గంజాయిని మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన హరిబాబు అలియాస్ హరిఓం ఆదేశాల మేరకు ఒడిస్సా అలూరికోటకు చెందిన రాము, తాతారావు వద్ద నుండి మహాకాల్, జాల్నా జిల్లా, మహారాష్ట్ర భద్రాచలం, ఇల్లందు మీదగా తరలిస్తుండగా తరలిస్తున్నట్లు తెలిపారు. ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ కేసు నమోద చేసి ముగ్గురు ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం తరలించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు, విక్రయాలు జరిపినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## వికలాంగురాలు మరో వికలాంగుడికి చేయూత



**ఇల్లందు ఆగస్టు 4, ప్రజాజ్యోతి:** ఒక వికలాంగురాలు తన వద్ద ఉన్న బ్యాటరీ సైకిల్ ను మరో వికలాంగుడికి ఇచ్చి తన ఔదార్యాన్ని చాటుకుంది.21 ఫీట్ ఏ రియాకి చెందిన గాదె జ్యోతి తన వద్ద ఉన్న బ్యాటరీ సైకిల్ ఉపయోగించుకోకపోవడంతో దాన్ని మరో వికలాంగుడికి ఒక ఉపయోగపడాలన్న ఉద్దేశంతో సోమవారం వికలాంగ సంఘ అధ్యక్షుడు ముజాహిద్ అలియాస్ సాజన్ కు తెలియజేయగా దానికి కొన్ని మరమ్మత్తులు చేయించి రాజేష్ అనే వికలాం గుడికి అందించారు. నీ అవయవాలు సక్రమంగా ఉండి మన ఇంట్లో ఉండా ల్సిన వస్తువుల కంటే అదనంగా ఉన్నప్పటికీ వాటిని మరొకరికి ఇచ్చేందుకు మనసు ఒప్పని వ్యక్తులు ఉన్న ఈ సమాజంలో వికలాంగురాలైన గాదె జ్యోతి తన వద్ద ఉన్న బ్యాటరీ సైకిల్ ను తాను వినియోగించుకోకపోవడంతో నిరుపయోగంగా ఎందుకు ఉండాలన్న సదుద్దేశం మంచి మనసుతో మరొకరికి ఉపయోగపడాలని అందించడం పట్ల వికలాంగ సంఘం తోపాటు పలువురు ఆమెను ప్రశంసించారు.

## ఇంటర్ డిప్యూటీ సెక్రెటరీ రావులపల్లి వెంకటేశ్వరరావుకి ఘన సన్మానం



**భద్రాచలం టౌన్, ఆగష్టు 4(ప్రజాజ్యోతి):** భద్రాచల వాసి భద్రాచలానికి సుపరిచితుడు ఆర్ వెంకటేశ్వరావు భద్రాచల పట్టణంలోని విద్యాభ్యాసం డిగ్రీ వరకు ఉస్మానియా యూనివర్సిటీలో పి.జీ ని పూర్తిచేసుకుని 2000 సంవత్సరం లో ఉపాధ్యాయ ఉద్యోగం పొంది, ఆ తర్వాత 2004లో ఏపీపీఎస్సీ ద్వారా జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం పొంది తన విద్యాభ్యాసం చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాదాపు పది సంవత్సరాల పాటు సేవలందించి 2017 సంవత్సరం లో ప్రిన్సిపాల్ గా మెట్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పదోన్నతి పొంది ఈ మధ్యకాలంలోనే ఇంటర్మీడియట్ బోర్డు డిప్యూటీ సెక్రటరీగా పదోన్నతి పొంది భద్రాచలం పట్టణానికి వచ్చిన సందర్భంలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్నేహితులు,పౌర ప్రముఖులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన స్నేహితుల దినోత్సవం గురించి పురస్కరించుకొని స్నేహితుల విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డి సుధాకర్ రెడ్డి, అధ్యాపకులు నందికొండ వెంకన్న శ్రీనివాసరావు అమృత రావు ఆనంద్ బాబు మాన్సింగ్ సోమేశ్ శ్రీధర్ వెంకట్ రామకృష్ణ, లైబ్రెరియన్స్ గరుడాచలం, పోచల రావు, నవీన్, వెంకటనారాయణ, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## కియాస్క్ మిషన్ ప్రారంభించిన ఆలయ ఈవో



**భద్రాచలం టౌన్, ఆగస్టు 4(ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం డిజిటల్ సేవల వినియోగంలో భాగంగా సోమవారం ఫెడరల్ బ్యాంకు దేవస్థానానికి సమర్పించిన రెండవ క్రియాస్క్ మిషన్ ను ఆలయ ఈవో రమాదేవి ప్రారంభించారు. భక్తులు ఈ యంత్రాన్ని ఉపయోగించుకుని తమకు అవసరమైన ప్రసాదాలు పొందాలన్నారు. ఈ యంత్రాల వల్ల సమయం ఆదా అవుతుందని భక్తులు తమ అభిప్రాయం తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ రవీంద్రనాథ్, ఏఈవో శ్రావణ్కుమార్, ఫెడరల్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ



**భద్రాచలం టౌన్,ఆగస్టు 4(ప్రజాజ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలో మూలవరులకు హైదరాబాద్కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడామండపంలో నిత్యకల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

## మల్లికార్జున స్వామి ఆలయంలో ఏకాదశ రుద్రాభిషేకం

- అనంతరం అన్నదానం



**అన్నపురెడ్డిపల్లి, ఆగస్టు 4, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో సోమవారాన్ని పురస్కరించుకొని మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంతెన కేశవరాజు, కళావతి, సత్య నారాయణ, రమా స్వామివారి సేవలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజాపురం గ్రామానికి చెందిన ఉపేందర్ రెడ్డి, సరోజినీ ఆలయానికి నైవేద్యపు గంటను సమర్పించారు.పబ్బ పవన్ కుమార్, రామచంద్రాపురం గ్రామానికి చెందిన రంగారావు, శ్రీదేవి తోపాటు పలువురు గ్రా మస్తులు, భక్తులు స్వామివారి మహాప్రసాదాన్ని స్వీకరించి సేవలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఆలయ వైస్ చైర్మన్ గుజ్జా పూర్ణచంద్రరావు, మేనేజర్ పివీ రమణ వచ్చిన భక్తులకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.




## వెచ్చని ఆహారం ,గోరువెచ్చని నీరు తీసుకోండి

- వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి... రాందాస్ వైద్యాధికారి.. వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



**అశ్వారావుపేట, ఆగస్టు 04, ప్రజాజ్యోతి:** విద్యార్థులు వెచ్చని ఆహారంతో పాటు గోరువెచ్చని నీరు త్రాగుతూ వ్యక్తిగత శుభ్రత పాటిస్తూనే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాందాస్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని అటెండర్స్ కాలనీలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తమ సిబ్బందితో కలిసి ఆయన వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాందాస్ మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించమని ఇద్దరు విద్యార్థులు జ్వరంతో ఉన్నారని వారికి మలేరియా డెంగ్యూ వంటి పరీక్షలు నిర్వహించగా నెగిటివ్ ఫలితాలు వచ్చాయన్నారు. చిరు వ్యాధులకు చికిత్స అందించి అవసరమైన మందులు ఇచ్చామన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంక్రమిస్తాయని గొంతు నొప్పి ఉన్నవారు నీటిని వేడి చేసుకుని తాగాలని నోటిని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు ఆరోగ్యపరంగా ఇటువంటి సమస్య వచ్చినా వెంటనే వస్తే గృహంలోని ఏఎన్ఎం ను సంప్రదించి ప్రభుత్వ ఆసుపత్రికి రావాలన్నారు. అనంతరం వసతిగృహాన్ని ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఏఎన్ఎం అరుణ ,ఆరోగ్య మిత్ర మల్లికా, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బావ్ సింగ్, ఆశా కార్యకర్త భారతి ,పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ గా బాధ్యతల స్వీకరణ



**భద్రాచలం టౌన్,ఆగస్టు 4(ప్రజాజ్యోతి):** భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాల యంలో సబ్ కలెక్టర్ గా మృణాల్ శ్రేష్ట సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టా రు. తొలుత ఐటీడీఏ ప్రాంగణంలోని హౌసింగ్ గేస్ట్ హౌస్ వచ్చిన ఆయనకు ఆర్డీవో కార్యా లయం ఉద్యోగులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఇప్పటివరకు ఆర్డీవోగా పనిచేసిన దామోదర్రావు నుంచి సబ్ కలెక్టర్ బాధ్యత లను ఆయన స్వీక రించారు. ఆర్డీవో, తహశీల్దార్, ఉద్యోగులు నూతన సబ్ కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. సబ్కలెక్టర్ మాట్లాడు తూ బీహార్ కి చెందిన తాను శిక్షణ కలెక్టర్ గా ఖమ్మం జిల్లాలో పనిచేసిన అనుభ వం ఉందని, గిరిజన కుటుం బాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏ సమస్యనైనా తనవంతుగా పరిష్కరిం చేలా కృషిచేస్తానని, ఉద్యోగులు, సిబ్బంది తనకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, కార్యాలయం సీసీ, వీఆర్వో రామ్నాయక్ పాల్గొన్నారు.